# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 2 | మార్చి | 2025 | పేజీలు: 5




నిజామాబాద్‌కు

## కంటైనర్ డిపో నిర్మిస్తాం

రైల్వే ప్రినిసపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎన్ రమేశ్

2

ఇళ్లలో చోరీకి పాల్పడుతున్న

## ఘరానా దొంగ అరెస్ట్

మూడు లక్షల 20వేల నగదు, 19 తులాల బంగారం, 500 గ్రాముల సిల్వర్ స్వాధీనం

వివరాలను వెల్లడించిన ఏసిపి రాజా వెంకట్ రెడ్డి.



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ క్షణాల వ్యవధిలోని ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న సొత్తును దోచుకుంటున్న నిందితున్ని నిజామాబాద్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు కు సంబంధించిన వివరాలు పూర్తి వివరాలు ఏసిపి రాజా వెంకట్ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వరంగల్ ప్రాంతానికి చెందిన సయ్యద్ అమీద్ అనే వ్యక్తి హైదరాబాదులో నివాసము అంటూ పలు ప్రాంతాలలో చోరీకి పాల్పడ్డాడు దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు. ఇతనిపై ఇప్పటివరకు కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఫిబ్రవరి 27 న శివరాత్రి పండగ రోజున పట్టపగలే నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ,గంగస్థాన్ ఫేస్ 3,ఏకశిలా నగర్ ప్రాంతాలలో ఉన్న బాధితులు ఇంటికి తాళం వేసి గుడికి వెళ్ళగా ఇదే అదునుగా భావించిన నిందితుడు సయ్యద్ ఆమీద్ మూడిళ్లలో చోరికీ పాల్పడి రూ.3,20,000 నగదు,19 తులాల బంగారం,500 గ్రాముల వెండి దోచుకెళ్ళాడని,బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సౌత్ నార్త్ , రూరల్ పోలీసులు ఏసిపి ఆదేశాల మేరకు కేసుని కేసును సీరియస్ గా తీసుకొని దర్యాప్తు ..మిగతా 2లో




ఇంటర్మీడియట్ పరీక్షలు

## సజావుగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 1.** కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటల్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఇప్పటికే జిల్లా సమన్వయ కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ..మిగతా 2లో

## కారు, లారీ ఢీకొని ఒకరు మృతి



### పలువురి పరిస్థితి విషమం

ఎల్లారెడ్డి మార్చి -1 (ప్రజా జ్యోతి) మితిమీరిన వేగంతో కారు, లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా పలువురికి గాయాలైన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట్ మండలం రాఘవపల్లి తండాకు చెందిన బానోత్ పూల్ సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఎల్లారెడ్డి నుంచి నాగిరెడ్డిపేట్ వైపు కారులో వస్తుండగా.. ఎల్లారెడ్డి మండలం ప్రధాన ఎల్లారెడ్డి మెదక్ ప్రధాన రహదారిపై పెద్ద రెడ్డి గ్రామ సమీపంలో వద్ద కారునీ లారీ వేగంగా ఢీ కొట్టడంతో వేగంగా ఈ ప్రమాదంలో బానోత్ పూల్ సింగ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా ఆయన కుటుంబీకులు ఇద్దరు తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో రెండేళ్ల చిన్నారి ప్రాణాపాయ స్థితిలో ..మిగతా 2లో

# ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి



**మొదటి పేజీ తరువాయి...**

38 కేంద్రాలలో 18,469 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందులో మొదటి సంవత్సరంలో 8743 మంది, ద్వితీయ సంవత్సరంలో 9726 మంది పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మెడికల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సూపరింటెండెంట్ రూంలో సీసీ టీవీ ఏర్పాటుచేయాలని తెలిపారు. ఏరోజు కారోజు ప్రశ్నపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి బందోబస్తుతో తీసుకరావాలని తెలిపారు. ఇన్విజిలేషన్ డ్యూటీ లు ప్రక్క మండలం నుండి వేయాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి సమస్య తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య శాఖాధికారి షేక్ సలాం, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ అయిన మొబైల్ ఫోన్లు

### బాధితులకు అందజేత

**ఎల్లారెడ్డి మార్చ్ 01 (ప్రజా జ్యోతి )** ముగ్గురు బాధితులు తాము పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ లను సీఈఐఆర్ వెబ్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి శనివారం వారికి అందించినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సోమార్ పేట గ్రామానికి చెందిన ఆలకుంట లక్ష్మణ్ అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ను జనవరి రెండో తేదీన సోమార్ పేట్ గ్రామంలో పోగొట్టుకున్నాడని తెలిపారు. అనంతరం అతను అదే నెల నాలుగో తేదీన స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే గూల గంగారం అనే మరో వ్యక్తి తన మొబైల్ ఫోన్ను ఎల్లారెడ్డి పట్టణంలో ఫిబ్రవరి 24వ తేదీన పోగొట్టుకోవడం జరిగిందన్నారు. అనంతరం అతను 26 ఫిబ్రవరిన స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలోని సోమార్ పేట గ్రామానికి చెందిన చాకలి సిద్దయ్య అనే వ్యక్తి కూడా తన మొబైల్ ఫోన్ను ఫిబ్రవరి 6వ తేదీన తన గ్రామంలోనే పోగొట్టుకోవడం జరిగిందన్నారు. అదే నెల 15వ తేదీన పోలీస్ స్టేషన్లో తన మొబైల్ ఫోన్ పోయినట్లు సిద్దయ్య ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. వీరి ఫిర్యాదుల మేరకు మొబైల్ ఫోన్ల లొకేషన్ ను సి ఈ ఐ ఆర్ వెబ్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి రికవరీ చేశామని ఆయన తెలిపారు. అనంతరం బాధితులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి మొబైల్ ఫోన్ లను వారికి అందజేయడం జరిగిందన్నారు. తమ మొబైల్ ఫోన్లను రికవరీ చేసి అందజేసిన ఎస్ఐ మహేష్ తో పాటు పోలీసు కానిస్టేబుల్ లకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.



## కారు, లారీ ఢీకొని ఒకరు మృతి

**మొదటి పేజీ తరువాయి...**

ఉందని తెలిపారు. గాయలైన వారిని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉండడం తో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. మిగతా వివరాలు తెలియాల్సి ఉంది

### కారులో ఇరుక్కుపోయిన బానోత్ పూల్ సింగ్

కారు లారీని గుద్దు కోవడంతో బానోత్ పూల్ సింగ్ మృతదేహం కారులో ఇరుక్కు పోయింది. కారు వేగంగా ఉండడం తో లారీని ఢీ కొట్టిన తరవాత కారు ఢీ నుజ్జు నుజ్జు అయింది. కారులో ఉన్న బానోత్ పూల్ సింగ్ అందులోనే ఇరుక్కు పోయాడు. అతన్ని బయటకు తీయడానికి చాలా సమయం పట్టింది.



## అఖండ హరినామ సప్తాహ ముగింపు పల్లకి సేవ, శోభాయాత్ర

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 01** పెద్ద కొడప్ గల్ మండలంలొని కాటేపల్లి గ్రామంలో శనివారం ముగిసిన అఖండ హరినామ సప్తాహ కార్యక్రమానికి శనివారం ఉదయం బాజా భజంత్రీలతో మహిళలు నిండు కలుషాలతో వెంట రాగా విటలేషుని పల్లకి సేవ శోభ యాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. అడుగడుగున భక్తులు పల్లకి సేవకు భక్తి ప్రవక్తులతో నిండుకడువ నీళ్ళు,పసుపు,కుంకుమ అగరవత్తులు, టెంకాయలు,మంగళ హారతులతో పూజలు చేశారు.అనంతరం వెంకట్ రావ్ దేశాయ్ మహారాజ్ (దేగుల్వాడి) కాల కీర్తన చేశారు. శ్రీ కృష్ణుడి లీలలు వివరించారు.ఆధ్యాత్మిక బోధనలు చేశారు.కీర్తన ముగిసిన తరువాత శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కీర్తన మహారాజ్ కు నూతన వస్త్రాలు అందించారు.కాలకీర్తన ప్రసాదాన్ని ధనిక, పేద,మహిళలు,పురుషులు అని భేదభావంలు లేకుండా ఒకరికొకరు పాదాభివందనాలు చేసుకున్నారు.అఖండ హరినామ సప్తాహ నిర్వాహకులు కీర్తన కారులు,గాయకులు,తబలా మాస్టర్ లు,సంగీత వాయిద్యకారులు,భజన మండలి సభ్యులకు సత్కరించి కానుకలు అందించారు.ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు,భక్తులు,భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.అనంతరం అందరికీ అన్న ప్రసాదం అందించారు.

## నిజామాబాద్‌కు కంటైనర్ డిపో నిర్మిస్తాం

### రైల్వే ప్రినిసపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎన్ రమేశ్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జిల్లాలోని డిచ్ పల్లి లేదా జానకంపేట లో త్వరలోనే కంటైనర్ డిపోను నిర్మిస్తామని రైల్వే ప్రినిసపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఎన్ రమేశ్ అన్నారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు జగదీశ్వరరావు ఆధ్వర్యంలో సభ్యులు కలిసి వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సరుకుల ఎగుమతికి కంటైనర్ డిపో అవసరమని కోరగా, ఆయన వెంటనే మంజూరు చేశారు. రవాణాకు సంబంధించి ఇతర సమస్యలను ఉమ్మడి సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో ప్రముఖ పసుపు వ్యాపారులు రమేశ్ గుప్తా,ఆకుల సందీప్, కార్యదర్శి కమల్ ఇనాని తదితరులు పాల్గొన్నారు. జిల్లాకు కంటైనర్ డిపో రావడం గొప్ప విషయమని సరుకులు త్వరత్వరగా ఎగుమతి చేసే వీలవుతుందని ప్రముఖ వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఇళ్లలో చోరీకి పాల్పడుతున్న ఘరానా దొంగ అరెస్ట్

**మొదటి పేజీ తరువాయి...**

చేపట్టారు. దర్యాప్తులో భాగంగా దొంగతనం జరిగిన ప్రాంతాలలో సిసి ఫుటేజీలను పరిశీలించిన తరువాత నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామని,శనివారం ఉదయం నిజాంబాద్ నగరంలోని కంటేశ్వర్ లోని బైపాస్ రోడ్ లో వాహనాలు తనిఖీలు నిర్వహించగా అనుమాదాస్పదంగా ఓ వ్యక్తి బ్లూ కలర్ హెూండా ఆక్టివా పై నిజామాబాద్ వైపు వస్తుండగా రూరల్ పోలీస్ సిబ్బంది అతన్ని ఆపి తనిఖీ చేయగా పని వద్ద నగదు బంగారం,వెండి,స్క్రూ డ్రైవర్,ఇనుప సుత్తి అగుపించడంతో వెంటనే అతన్ని విచారించగా గత నెల 27వ తేదీన మూడు ఇళ్లలో చోరికి పాల్పడినట్టు ఒప్పుకున్న ఒప్పుకున్నారని ఎసిపి తెలిపారు. నిందితుడు గత 15 సంవత్సరాల నుంచి దొంగతనాలకు పాల్పడుతుండే వాడని గతంలో చందానగర్,నిజామాబాద్,బోధన్,రెంజల్,సరూర్ నగర్,ఎడపల్లి తో పాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఇతనిపై దాదాపుగా 85 కు పైగా కేసులు ఉన్నాయని,2018 ఇతనిపై నాచారం పోలీస్ స్టేషన్ లో పీడీ యాక్ట్ కూడా నమోదయిందని తెలిపారు. 48 గంటల్లో దొంగతనం కేసును చాకచక్యంగా చేదించిన నార్త్ సిఐ,సౌత్ సిఐ,నిజామాబాద్ రూరల్ ఎస్ ఐ,మాట్లూర్ ఎస్ ఐ సిబ్బందిని ఏసీబీ అభినందించారు. వీరికి త్వరలోనే రివార్డును ప్రకటిస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సౌత్ రూరల్ సీఐ సురేష్,నార్త్ సిఐ శ్రీనివాస్,రూరల్ ఎస్ ఐ ఆరిఫ్,మాక్లూరు ఎస్ ఐ పాల్గొన్నారు.

## అంబరన్నంటిన యూనిక్ పబ్లిక్ పాఠశాల

# వార్షికోత్సవ సంబరాలు

**రెంజల్, మార్చ్ 01(ప్రజాజ్యోతి):** రేంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో గల యూనిక్ పబ్లిక్ పాఠశాల వార్షికోత్సవ సంబరాలు శుక్రవారం రోజున అంబరానంటాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడారంగం మరియు యోగ, సంస్కృతిక,కార్యక్రమాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రేంజల్ ఎస్సై సాయన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, క్రమశిక్షణ పెద్దలను గౌరవించడం లాంటి పలు అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ విద్యార్థులు చదువుకొని తమ యొక్క తల్లిదండ్రుల పేరు నిలబెట్టి అలాగే రాబోయే తరాలకు కూడా ఆదర్శంగా నిలవాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు తమ యొక్క ప్రతిభను నృత్యాలరీత్యా, మరియు నాటకాలరీత్యా,పలు రకాల లో సూచించి అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ కార్యక్రమంలో పలు ప్రవేట్ పాఠశాల యాజమాన్యలు మరియు హాజీ ఖాన్, సద్దాం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రాచీన చరిత్రను వెలికి తీసే సమయం ఆసన్నమైంది

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 1.** భారతీయ శిక్షణ మండల్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆర్కే డిగ్రీ, పీజీ కళాశాలలో నూతన జాతీయ విద్యా విధానం-2020: పరిశోధకులు నిర్వర్తించాల్సిన కర్తవ్యం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ కామారెడ్డి జిల్లా భారతీయ శిక్షణ్ మండల్ ప్రముఖ్ పోతన్న తెలిపారు. జ్యోతి ప్రజ్వలన, సరస్వతీ పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ శివరాజ్ మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యా విధానం అత్యంత అవసరమైన పాలసీ అని తెలిపారు. కోవిడ్ కారణంగా భారతదేశమంతటా నూతన జాతీయ విద్యా విధానం విస్తరించడానికి ఇబ్బందిలేర్పడ్డాయని, రానున్న రోజుల్లో ఈ విద్యా విధానాన్ని అన్ని రాష్ట్రాల్లో అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రాచీన చరిత్రను వెలికి తీసే సమయం ఆసన్నమైందని ఆయన ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. నూతన జాతీయ విద్యా విధానం ద్వారా సమూలమైన మార్పుల కొరకు భారతీయ శిక్షణ్ మండల్ ఆధ్వర్యంలో నూతన పోకడలతో, గతంలో భారతదేశం ప్రపంచానికి అందించిన విషయాలను సమగ్రంగా అధ్యయనం చేస్తుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రొత్త క్రొత్త విధానాలను అలవర్చుకొని, భారతీయ చరిత్రకు తిరిగి పురుడు పోసేందుకు కంకణ బద్ధులై పరిశోధకులుగా మారాలన్నారు. మల్టీ డిసిప్లినరీ ద్వారా విద్యా విధానం, 2047 వికసిత్ భా, లోకల్ ఫర్ లోకల్ కార్యక్రమాలను భారతీయ శిక్షణ్ మండల్ ప్రతి విద్యా సంస్థల్లో నెలకొల్పుతూ ముందుకు తీసుకెళుతుందన్నారు. అంతకుముందు ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ మధుకర్ మాట్లాడుతూ భారతదేశానికే కాకుండా ప్రపంచానికి సైన్సును సమాజానికి పరిచయం చేసిన మహామహులు ఎంతో మంది ఉన్నారని, అందుకు ఉదాహరణ నిన్నటి జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించిన సివి రామన్ పరిశోధనలే తార్కాణం అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ శిక్షణ్ మండల్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ యుజిసి సభ్యుడు, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ శివరాజ్, భారతీయ శిక్షణ్ మండల్ తెలంగాణ రాష్ట్ర ప్రముఖ్ ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మధుకర్, ఎస్ ఆర్ కె ప్రిన్సిపల్ దత్తాత్రి, ఆర్కే డిగ్రీ%డ%పీజీ కళాశాల డీన్ నవీన్ పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ శిక్షణ్ మండల్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు డాక్టర్ సతీష్, డాక్టర్ పూర్ణ, డాక్టర్ పోతన్న, తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి దేవరాజ్, స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ డాక్టర్ రాహుల్ కుమార్, డాక్టర్ సంతోష్ గౌడ్,ఆర్కే డిగ్రీ,పీజీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు




మాట్లాడుతున్న మాజీ యుజిసి సభ్యుడు ప్రొఫెసర్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంఐఎం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ చౌరస్తాలో ఎంఐఎం పార్టీ 67 వ ఆవిర్భావ వేడుకలను జిల్లా అధ్యక్షుడు ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు ఫయాజుద్దీన్ మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఉనికిని చాటుకొని దేశమంతట పార్టీ విస్తరిస్తున్నదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గట్టి పోటీని ఇచ్చి అధికారం కైవసం చేసుకుంటామని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ యువతీ యువకులను ప్రోత్సహిస్తూన్నామన్నారు. దేశంలోని మైనార్టీ ప్రజలు ఎంఐఎం పార్టీ పట్ల ఆకర్షితులై అండగా నిలబడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ సిటీ ప్రెసిడెంట్ షకీల్ అహ్మద్ మాజీ డిప్యూటీ మేయర్లు మహమ్మద్ ఇద్రిష్ ఖాన్, మీర్ మజాజ్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబాజ్, మాజీ కార్పొరేటర్ మున్వార్ అలీ, నాయకులు సోహైల్ చౌస్, అమర్ ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ద్వారా రూ.29లక్షల పన్ను వసూల్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ నేతృత్వంలో అధికారులు శనివారం ఉదయం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పన్ను వసూలు చేశారు. అధిక బకాయిలు ఉన్న వ్యాపార సముదాయాలకు కమిషనర్ స్వయంగా వెళ్లారు. వాసవి డిజిటల్ నుంచి రూ. 2.33లక్షలు, భవాని డెంటల్ ఆస్పత్రి నుంచి రూ. 7.42లక్షలు, ప్రియాంక స్కిన్ క్లీనిక్ నుంచి రూ. 12.96లక్షలు, కేర్ డిగ్రీ కళాశాల నుంచి రూ. 1.91వేలు, హై టెక్ మొబైల్స్ నుంచి రూ. 5లక్షల పన్ను బకాయిలు వసూలు చేశారు. ఒకే రోజు సుమారు రూ. 29లక్షల బకాయిలను వసూలు చేశారు. అలాగే స్వగత్ హోటల్ లో తనిఖీలు నిర్వహించి ఆహారపదార్థాల నాణ్యతను పరిశీలించారు.



## మహిళల మెడలో నుంచి గొలుసులు
# దొంగతనం చేస్తున్న కిలాడీ లేడీ అరెస్ట్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బిచ్కుంద) మార్చ్ 1.** బిచ్కుంద బస్ స్టాప్ నుండి వరుసగా మహిళ మెడలో నుంచి బంగారు గుండ్లు దొంగతనం చేస్తున్న మహిళను శనివారం ఉదయం బిచ్కుంద బస్ స్టాప్ నందు పట్టుకోవడం జరిగింది ఆమె పేరు శాంతాబాయి మధుకర్ కాంబ్లే నివాసం కమల్ నగర్ తాలూకా ఔరద్ కర్ణాటక స్టేట్ అను ఆమె బిచ్కుంద బస్ స్టాప్ కు వచ్చి రద్దీగా ఉన్న బస్సు వద్దకు వెళ్లి ప్యాసింజర్లతో కలిసి ఎక్కుతున్నట్లుగా బస్సు ఎక్కుతూ మహిళ మెడలో ఉన్న బంగారు గుండ్లను తెంచుకొని ఆ బస్సు ఎక్కకుండా తిరిగి అక్కడి నుంచి ఆటో స్టాండ్ కి వెళ్లి ఆటో ఎక్కి జుక్కల్ చౌరస్తా నుండి ఆనేగావ్ మీదుగా కమల్ నగర్ కు చేరుకునేది బిచ్కుంద బస్ స్టాప్ నుండి ఇప్పటివరకు వరుసగా గోడమీది సాయవ్వ గాండ్ల సాయవ్వ దోమటి శకుంతల సాయవ్వ వారి మెడలో నుండి మొత్తం 5 తులాలు బంగారు గుండ్లను వారి మెడలో నుండి తెంపుకొని దొంగలించినది ఇట్టి మహిళలు పట్టుకుని నాలుగు కేసులలో దొంగలించిన 5 తులాల బంగారు నగలను తిరిగి పంచుల సమక్షంలో కమల బాయి వద్దనుండి స్వాధీనం చేసుకొని నది మరియు కమలా బాయి అనే మహిళను జ్యుడిషరీ రిమాండ్కు పంపడం అయినది అని బిచ్కుంద సీఐ తెలపనైనది. దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ నదీమ్ ను బిచ్కుంద పోలీస్ సిబ్బందిని ప్రశంసించారు.



## ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్.టి.ఐ బోర్డులను ఏర్పాటు చేస్తాం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (బీబీపేట్) మార్చ్ 1.** కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో నీ, ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులను తప్పనిసరి ఏర్పాటు చేస్తామని బిబిపేట తాసిల్దార్ ఏ సత్యనారాయణ తెలిపారని బిబిపేట సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ బీబీపేట మండల అధ్యక్షుడు నాంపల్లి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిబిపేట మండల ఆర్టిఐ ఆధ్వర్యంలో శనివారం సమాచార హక్కు చట్టం 2005 బోర్డులను ఏర్పాటు చేయాలని కమిటీ తరఫున మండల తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులను ఏర్పాటు చేయడం వల్ల సామాన్యునికి సమాచారం త్వరితగతిన అందుతుందని అన్నారు. సమాచారాన్ని తెలుసుకోవడం ప్రతి పౌరుని హక్కు అని పేర్కొన్నారు. ఈ విషయానికి తాసిల్దార్ సానుకూలంగా స్పందిస్తూ ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిబిపేట్ ఆర్ ఐ. రాములు, ఆర్టిఐ మండల కార్యదర్శి పండ్ల హనుమంతు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

### ఎంఈఓ వెంకటేశం



**ఎల్లారెడ్డి మార్చి 01( ప్రజా జ్యోతి )** విద్యార్థులు ఇష్టపడి చదవాలని ఎంఈఓ వెంకటేశం అన్నారు.శనివారం పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ వెంకటేశం మాట్లాడుతూ పదోవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ సంవత్సరం నుంచి విద్యార్థులకు గ్రేడింగ్ విధానం తొలగించడం జరిగిందని అన్నారు. వార్షిక పరీక్షల్లో పదో వ తరగతి విద్యార్థులకు పరీక్ష జవాబు పత్రాలు లో బుక్ లెట్ విధానం అమలు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ గాంధీ ఉపాధ్యాయ బృందం ఎంఈఓను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జహంగీర్ ఉపాధ్యాయులు ప్రియదర్శిని లక్ష్మణ్ సింగ్ బలవంతరావు విద్యా రమణ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవం

**నాగిరెడ్డిపేట్,మార్చి1(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో గల వేణుగోపాల స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణంను శనివారం భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను మండలంలోని పురవీధుల గుండా పల్లకిలో ఊరేగించి స్వామి వారి కీర్తనలు గానం చేసారు.అనంతరం స్వామి వారి కళ్యాణంను తోగిట పీఠాధిపతి మాధవనంద సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో పురోహితులు వైభవంగా నిర్వహించారు.అలాగే ఆలయం ప్రక్కనే నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణంను వారు పరిశీలించారు.ఈ కల్యాణ మహోత్సవంను తిలకించడానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదలు స్వీకరించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు



# ఘనంగా పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలు

**నాగిరెడ్డిపేట్,మార్చి 1(ప్రజాజ్యోతి):** సామాజిక సేవకుడు,బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.వారు మాట్లాడుతూ పైడి ఎల్లారెడ్డి పేదల బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని మానవత్వంతో ఎదుటి వ్యక్తికి సహాయం, సంతోషం, ధైర్యం అందించే మరో అర్జునుడు,తన సొంత ట్రస్ట్ ద్వారా ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్లు ఉచితంగా అందించారని గుర్తు చేసారు అంతటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజధాస్ మాజీ ఎంపీటీసీ దేవ్ సింగ్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు హన్మాండ్లు గోపాల్ రెడ్డి ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

### డిఎల్పీవో సురేందర్



**నాగిరెడ్డిపేట్,మార్చి1(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని డివిజనల్ పంచాయితీ అధికారి సురేందర్ అన్నారు.శనివారం మండలంలోని తాండూర్ గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న డంపింగ్ యర్డు స్మశాన వాటికను సందర్శించి అక్కడ పరిస్థితులు దుర్భేధ్యంగా ఉన్నాయని స్మశాన వాటిక పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండుకుందని ప్రజలు ఉపయోగించుకోవడానికి అవకాశం లేదని వారం రోజుల్లో పిచ్చిమొక్కలను తొలిగించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించి ఈ వేసవి కాలంలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని అన్నారు.వారి వెంట పంచాయతీ కార్యదర్శి సంతోష్,సిబ్బంది ఉన్నారు.

# యుపిఎస్‌పై యుద్ధభేరి విజయవంతం చేయండి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 1. డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన 264 మంది సిపిఎస్ ఉపాధ్యాయులు, సిపిఎస్ విధానం పట్ల అవగాహన శనివారం కల్పించారు. ఏప్రిల్ 1 2025 నుండి కేంద్ర ప్రభుత్వ ము ఇచ్చిన సర్క్యూలర్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోయే (యుపిఎస్) ఏకీకృత పెన్షన్ పథకం కు వ్యతిరేకంగా టిఎస్ సిపిఎస్ ఈ ఎస్ ఆధ్వర్యంలో చేసే యుద్ధభేరి కార్యక్రమంకు సంబంధించిన గోడ పత్రులు కామారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దేవున్ పల్లి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం మనోహర్ మరియు సెక్టోరియల్ ఆఫీసర్ వేణు సార్ చేతుల మీదుగా విడుదల చేసారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు కుంట ఎల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము తలపెట్టిన యు పి ఎస్ పథకాన్ని బలవంతంగా ప్రభుత్వ ఉద్యోగులపై రుద్దడం అన్యాయం అన్నారు. ఈ పథకం వలన ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుందని, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఆదివారం



హైదరాబాద్ లో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద జరుగబోయే యుద్ధభేరి కార్యక్రమం ను ఉద్యోగ ఉపాధ్యాయులు తప్పకుండా పాల్గొని విజయవంతం చెయ్యవల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల భాస్కర్ రెడ్డి, రాష్ట్ర బాద్యులు చంద్ర శేఖర్, జిల్లా బాధ్యులు సునీల్ చెల్ల, అనిల్ పటేల్ మరియు డీఎస్సీ 2004 సిపిఎస్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన రాష్ట్ర కార్యదర్శి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 1. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్ రాములు మాదిగ అమరవీరులకు శనివారం వెళ్లడానికి నివాళులర్పించారు. పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మాదిగల ఐక్యవేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన ఆయన మాట్లాడుతూ మనమెంత మనకంత వర్గీకరణ విషయంలో మన వాటా మనకు రావాలని పిలుపుని చ్చారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో జరుగుతున్నటువంటి కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ లక్షడప్పులు వేల గోతుల కార్యక్రమాలు చూసి వర్గీకరణము అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. వర్గీకరణ మాదిగలకు సముచితంగా లేదన్నారు. మాదిగలకు సరైన వర్గీకరణ అయ్యేంతవరకు నిరంతరం కొట్లాడుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ పాల్వంచ మండల అధ్యక్షుడు బట్ట నరేష్, బాబు, దేవయ్య, రాజల్లం తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

### నందులాల్ సేవలు మరువలేనివి

### సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ సుజీత్ కుమార్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చ్ 1. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, పోస్ట్ మాస్టర్ నందులాల్ సేవలు మరువలేనివని కామారెడ్డి పోస్టల్ డిపార్ట్మెంట్ సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టల్ అధికారి సుజీత్ కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఉద్యోగి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అన్నారు.కామారెడ్డి పట్టణ పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన నందులాల్ విది నిర్వహణలో బాధ్యతగా పని చేస్తూ ప్రతి ఉద్యోగికి మనసు నొప్పివ్వకుండ ఉండేవాడాన్నారు. సమయ పాలనలో ముందుండే వాడని ఉదయం 8 గంటలకు కార్యాలయానికి వచ్చి సాయంత్రం 8,9 గంటలకు అతని పనులు పూర్తి చేసుకొని ఇంటికి వెల్లె వాడని ఆయన సేవలను కొనియాడారు.ప్రతి ఉద్యోగి అతనిని



అదర్శంగ తీసుకోవాలన్నారు.31 సంవత్సరాలు సుదీర్ఘకాలం పోస్టల్ డిపార్ట్ మెంట్ వివిధ హోదాల్లో విధులు నిర్వహించి సేవలందించిన నందులాల్ ను ఆయన అభినందించారు.విదినిర్వంలో నందులాల్ కు సహకరించిన అతని బాగస్వామి సరళ కు అతనికి శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పోస్ట్ మాస్టర్ దేవిసింగ్, ఎస్పియంలు రాజేందర్ రెడ్డి, ఉపేందర్,డివోవిఎ సురేష్, రాజు,ట్రెజరర్ రాజేందర్, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్లు బలరాజ్ గౌడ్,జీలాని,అతని కుటుంబ సబ్యులు సెంట్రల్ ఎక్సైజ్ రిటైర్డ్,సిఐ ఏ రాజన్న,రిటైర్డ్ అసిస్టెంట్ ఆడిట్ అధికారి శారద,రిటైర్డ్ ఏచ్ఏం రాజయ్య,రిటైర్డ్ వ్యవసాయ అధికారి శకుంతల,రిటైర్డ్ రైల్వే టీఎక్సఆర్ రామచందర్,పోస్టల్ ఉద్యోగి సూర్యనారాయణ, కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఓవర్ లోడ్‌తో బాధపడుతున్న రైతులకు ఆదరణ

### ట్రాన్స్కో ఎస్ ఈ

### మాజీ జెడ్పిటిసి పడగల రాజేశ్వరరావు

రామారెడ్డి మార్చ్ 01 (ప్రజా జ్యోతి) రైతులను ఆదుకున్న ట్రాన్స్కో ఎస్ ఈ,ఆరుగాలం కష్టపడి పంట పండించుకునే రైతులకు రబీ లో ట్రాన్స్ఫార్మర్ పలు మార్లు కాలిపోవడం రైతులకు ఇబ్బందిగా మారిన సందర్భంగా ట్రాన్స్ఫార్మర్ అందజేయాలని అధికారులకు మొరపెట్టుకున్న, స్పందించకపోవడంతో మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు, జిల్లా విద్యుత్ అధికారి ఎస్సీఈ కి, చరవాణి ద్వారా నాలుగు గంటల్లో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ను అందించిన సంఘటన శనివారం రామారెడ్డి మండలం మోసంపూర్ గ్రామం లో చోటు చేసుకుంది.దీంతో ఆ అధికారికి ఆ గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.మోషన్ పూర్ గ్రామంలో ఎస్ ఎస్ 3 ట్రాన్స్ఫార్మర్ గత ఏడాది నుంచి ఓవర్ లోడ్ తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్ కింద 15 మంది రైతులు ఉండగా మోటార్లు చాలు చేస్తే ఫేస్ వైరు పోయి మరోపక్క ట్రాన్స్ఫార్మర్ పలుమార్లు కాలిపోయింది.దీంతో రైతులు 63 నుంచి 100కు పెంచాలని గత ఏడాది నుంచి మొరపెట్టుకున్న ఫలితం దక్కలేదు. దీంతో గత్యంతరం లేక ఎండిన పొలం కర్రలతో సదాశివ నగర్ ఉమ్మడి మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు ను కలిశారు.తమకు ట్రాన్స్ఫార్మర్ ఇప్పించి పంటలను కాపాడాలని కోరారు.దీంతో ముందుగా రామారెడ్డి మండల ఏఈ తో మాట్లాడారు. అయినా ఫలితం దక్కకపోవడంతో డిఈ, తో మాట్లాడారు. రైతుల బాధ తీర్చకపోవడంతో శనివారం రైతులు మళ్లీ కామారెడ్డి లో ఉన్న మాజీ జెడ్పిటిసి ని కలిశారు. దీంతో ట్రాన్స్కో ఎస్సీ శ్రావణ్ కుమార్ కి ఫోన్లో మాట్లాడి సమస్యను వివరించడమే కాకుండా, ఎండిపోతున్న పొలాల ఫోటోలను కూడా పెట్టారు .దీంతో స్పందించిన ఎస్సీ ఇలాంటి సమస్యను తమ దృష్టికి ఎందుకు తీసుకురాలేదని అధికారులపై మండిపడి నాలుగు గంటల్లో ప్రభుత్వ వాహనంలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ మోశంపూర్ కు పంపి రైతులను ఆదుకోవడంతో రైతుల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎండిపోతున్న తమ పంటలను మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు ట్రాన్స్కో ఎస్సీ శ్రావణ్ కుమార్ ప్రాణం పోశారని ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతుల సమస్యలపై కిందిస్థాయి అధికారులు స్పందించి పనిచేస్తే ఇలాంటి ఇబ్బందులు రావని రైతులన్నారు.దీంతో వెంటనే ట్రాన్స్ఫార్మర్లు చూసిన రైతులు ఆనందాన్ని ఆపుకోలేక కామారెడ్డి లోని ట్రాన్స్కో కార్యాలయానికి మాజీ జెడ్పిటిసి ని తీసుకెల్లి ఎస్సీ శ్రావణ్ కుమార్ కు శాలువాతో సన్మానించారు.